క్లుప్తంగా

అల్లూరి ఆశయసాధనే నిజమైన నివాళి



గణపవరంలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గణపవరం: దేశ స్వాతంత్య్ర సాధనకు ప్రాణాలను ఫణంగాపెట్టి పోరాడిన అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని పలువురు అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా గణపవరం మారెమ్మ గుడివద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్, కన్యకా పరమేశ్వరి వర్తకసంఘం అధ్యక్షుడు ఆర్‌వీఎస్ రాజు, వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు అల్లూరి గంగరాజు, చింతలపాటి సూర్పరాజు, నడిపల్లి శ్రీరామ్, నంద్యాల సుబ్బరాజు, నడిపల్లి కోటి, దాట్ల సుబ్బరాజు, పేరిచర్ల సత్తిబాబు పాల్గొన్నారు.

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి



చిన్నారులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్న తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు

భీమడోలు: విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని ఆర్జించాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కెరీర్ గైడెన్స్ డైరెక్టర్ తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు అన్నారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల శాఖా గ్రంథాలయాల్లో మంగళవారం విద్యార్థులు వేసవి సెలవుల నేపథ్యంలో సామూహిక పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారికి కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు.

158 మంది ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగం



పోలింగ్ కౌంటర్ వద్ద వివరాలు తెలుసుకుంటున్న జేసీ, ఆర్వో లావణ్యవేణి

దెందులూరు: దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా 158 ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జేసీ, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి లావణ్యవేణి తెలిపారు. మే 8న ఫెసిలిటేషన్ సెంటరులో దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎం కమిషనింగ్ మంగళవారం పూర్తయిందన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో మంగళవారం 170 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. 1,689 మందికి ఇప్పటి వరకు 1,571 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నట్లు ఆర్వో ఖాజావలి తెలిపారు.

ఈవీఎం కమిషనింగ్ పనులు పూర్తి

ఉంగుటూరు: పార్లమెంటు బ్యాలెట్ పత్రాలను అమర్చి ఈవీఎంలను సిద్ధం చేసే కార్యక్రమం మంగళవారం నారాయణపురం హైస్కూల్లో కొనసాగించారు. ఆర్వో షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో 256 ఈవీఎంలను సిద్ధం చేశారు. 214 పోలింగు కేంద్రాలకు ఈవీఎంలు ఉపయోగించగా మిగిలినవి రిజర్వులో ఉంచుతామని ఆర్వో తెలిపారు. ఇప్పటికే అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థుల బ్యాలెట్ పత్రాలను పొందుపరిచి ఈవీఎం సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు.

కానిస్టేబుల్ వైద్యానికి ఆర్థిక సాయం

ఏలూరు టౌన్: లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఏలూరు ఆయుష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోన్న ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ డి.మధుకుమార్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం 2013 బ్యాచ్ మెట్స్, ఏలూరు జిల్లాలోని పోలీస్ సిబ్బంది తమవంతుగా రూ.2.60 లక్షలు సాయం అందించారు. వారికి మధుకుమార్ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గ్రామాలుగా రూపుదిద్దుకున్న జగనన్న కాలనీలు

- వైఎస్సార్ ప్రభుత్వంలో గృహ నిర్మాణానికి ప్రాధాన్యత
- ఉంగుటూరు నియోజకవర్గంలో 4,530 ఇళ్ల మంజూరు
- రూ.63.32 కోట్లు చెల్లింపులు
- ఎమ్మెల్యే వాసుబాబు ప్రత్యేక కృషి
- పేదల సొంతింటి కల సాకారం



చేబ్రోలులోని జగనన్న గృహ కాలనీ



ఏలూరు జిల్లాలోనే పెద్దదైన గుండుగొలనులోని జగనన్న గృహ కాలనీ

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో 4,530 ఇళ్లు రూపు దిద్దుకున్నాయి. గతంలో ఎన్నడూ ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేసిన దాఖలాల్లేవు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అసలు పేద వర్గాలకు ఇళ్ల నిర్మాణాల ఊసే లేదు. నియోజకవర్గం పరిధిలోని జగనన్న గృహ కాలనీల్లో ఇప్పటికి 3,531 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని లబ్ధిదారులు గృహప్రవేశాలు చేశారు. మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. పేదల సొంతింటి కల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సాకారం చేసింది. దీంతో ఇళ్లు పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని అంటున్నారు. సొంత ఇంటిలోకి వెళ్లిన వారందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జగనన్న కాలనీలు రూపుదిద్దుకున్న ఇవి ప్రత్యేకమైన గ్రామాలుగా రూపాంతరం చెంది దర్శనమిస్తున్నాయి. ఉంగుటూరు, చేబ్రోలు, గుండుగొలను, బొమ్మిడి, ఉప్పాకపాడు, కైకరం, యర్రమళ్ల, నల్లమాడు, నీలాద్రిపురం, గోకవరం, గొల్లగూడెం, యర్రమిల్లిపాడుతోపాటు నిడమర్రు, భీమడోలు, ఉంగుటూరు మండలాల్లోని అనేక గ్రామాల్లో జగనన్న ఇళ్లు దర్శనమిస్తున్నాయి. నిడమర్రు మండలంలో 756 ఇళ్లు, భీమడోలు మండలంలో 1,698 ఇళ్లు, ఉంగుటూరు మండలంలో 2,084 ఇళ్లు నిర్మాణాలు పూర్తయ్యాయి. నిర్మాణాలు పూర్తి చేసిన ఇళ్లకు రూ.63.32 కోట్లు లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసింది. ప్రభుత్వం ఇళ్లలేని పేదలను గుర్తించి పట్టాలు అందజేయడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి సుమారు రూ.2 లక్షల రుణం మంజూరు చేసింది. ఉంగుటూరు నియోజకవర్గంలో అర్హులందరికీ ఇల్లు మంజూరయ్యేలా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రత్యేక కృషి చేశారు. దీంతో అధిక సంఖ్యలో ఇళ్ల నిర్మాణం జరిగి జగనన్న కాలనీలు గ్రామాలను తలపించేలా రూపుదిద్దుకున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నాయకుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు కాలేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే మేలు జరిగిందని గృహలబ్ధిదారులు అంటున్నారు.

చేబ్రోలు కాలనీకి రాష్ట్రస్థాయిలో గుర్తింపు

ఉంగుటూరు నియోజకవర్గంలో చేబ్రోలు కాలనీకి రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉంది. ఇక్కడ నిర్మించిన గృహాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 2023 అక్టోబరు 12న వర్చువల్ విధానంలో సీఎం క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. కాలనీ ప్రారంభోత్సవం రోజున ఏలూరు జిల్లా యంత్రాంగంతోపాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, జెడ్పీ చైర్‌పర్సన్ చేబ్రోలు వచ్చారు. ఎమ్మెల్యే వాసుబాబు ఆధ్వర్యంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో కలెక్టరు కాలనీలో అంతర్గత రహదార్లు, డ్రెయిన్లు, మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.48లక్షలు మంజూరు చేశారు. నియోజకవర్గంలో సుమారు 100 లే అవుట్లకు కరెంటు, మోటారు, బోరు ప్రభుత్వం ఉచితంగా అందజేసింది. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు నిరంతర పర్యవేక్షణలో గృహనిర్మాణాలు వేగవంతంగా పూర్తయ్యాయి. ప్రతి ఇంటికీ ఉచితంగా విద్యుత్ సర్వీసులు మంజూరు చేశారు.

సీఎం జగన్ వల్లే సొంతిల్లు సాకారం



సీఎం జగన్ వల్లే మాకు ఇల్లు నిర్మాణం పూర్తయింది. ఎంతో కాలంగా అద్దె ఇంటిలో కాలం వెళ్లదీస్తూ ఇబ్బందులు పడ్డాం. ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు. ఇల్లు కట్టుకోగలమా అని అనేకసార్లు బాధపడే వాళ్లం. స్థానిక ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆదేశాలతో గ్రామంలోని లేఅవుట్‌లో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించారు. సొంతిల్లు నిర్మించుకోవడంతో ఎంతో ఆనందంగా ఉన్నాం.

– త్రిపురనేని భారతి, గృహలబ్ధిదారు, చేబ్రోలు

ప్రభుత్వ సహకారంతో గృహనిర్మాణం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా పేదలందరికీ ఇళ్లు మంజూరయ్యాయి. గృహనిర్మాణానికి ప్రభుత్వం చాలా సహకారం అందజేసింది. అందువల్లే మా సొంతింటి కల నెరవేరింది. ఎంతో ఆనందంతో ఈరోజున సొంతింటిలో మేము ఉన్నాము. పేద కుటుంబానికి చెందిన మాకు ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ప్రభుత్వం రుణం మంజూరు చేసింది.

– రఘు, గృహ లబ్ధిదారు, చేబ్రోలు

కూలీలకు మజ్జిగ పంపిణీ



ఉంగుటూరులో కూలీలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉంగుటూరు: ఉంగుటూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు మంగళవారం పొలాల్లో పని చేస్తున్న కూలీలకు మజ్జిగ, శీతల పానీయాలు పంపిణీ చేశారు. ఎండ తీవ్రతకు అలసిపోయిన కూలీలు ఇళ్లకు వెళ్లే సమయంలో వీటిని పంచారు. ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు మంద జయలక్ష్మి, నాయకులు సయ్యద్ బాజి, కొల్లి నాగు, దూసనపూడి లక్ష్మీనారాయణ, పత్తిపాటి దుర్గం పాల్గొన్నారు.

ఎంపీ బాబూరావుకు సత్కారం



రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావును సత్కరిస్తున్న పళ్ళెం ప్రసాద్

దెందులూరు: రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావును మంగళవారం కొవ్వలిలో ఆయన నివాసంలో ఫారెస్ట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పళ్ళెం ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని గొల్ల బాబూరావు సూచించారు.

సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యం

- కొఠారు అబ్బయ్యచౌదరి
- పెదపాడు,పెదవేగి మండలాల్లో విస్తృత ప్రచారం



పెదపాడు: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్



పెదవేగి: రామశింగవరంలో బైక్ ర్యాలీలో కొఠారు అబ్బయ్యచౌదరి



దెందులూరు: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి



దెందులూరు: జోగన్నపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, నాయకులు

పెదపాడు: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం పెదపాడు మండలంలోని అప్పనవీడు, పునుకొల్లు, తోటగూడెం, పాతపెదపాడు, రాజుపేట పెదపాడు, పెదవేగి మండలంలో జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీతో కలిసి అబ్బయ్యచౌదరి, సునీల్‌కుమార్ యాదవ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాలు ప్రవేశపెట్టి పేద కుటుంబాలను ఆదుకున్నారని గుర్తు చేసారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏనాడైనా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారా అంటూ ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే రాష్ట్రం మరో శ్రీలంకగా మారుతుందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు ఇప్పుడు సాధ్యంకాని మోసపూరిత హామీలతో మాయ మేనిఫెస్టో ప్రకటించారని, దానిని ప్రజలెవ్వరూ నమ్మడం లేదని కొఠారు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ చెప్పాడంటే చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాదరావు, పెదపాడు మండల ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకుడు ముదుగురు సూర్యనారాయణ, విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అప్పన పద్మావతి, రెడ్డి స్వర్ణకుమారి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, అప్పనవీడు సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, రాజుపేట సర్పంచ్ తొందురు క్రాంతికుమార్, తోటగూడెం సర్పంచ్ ఏనుగ అబ్రహం, ఎంపీటీసీలు కర్రె మరియమ్మ, బుద్దే రామసీత, సీనియర్ నాయకులు గారపాటి భాస్కరరావు, కంభంపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, డీ వరప్రసాద్, బండి రమేష్, చేపేని కృష్ణ కాలినాగభూషణం మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల ముమ్మర ప్రచారం

దెందులూరు: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, కన్వీనర్లు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేస్తున్నారు. కొవ్వలిలో దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఈవీఎంల నమూనాలతో ప్రతి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, సర్పంచ్ ఇంటేటి మధులత, గొరిపర్తి వరలక్ష్మి రంగారావు, పార్టీ జిల్లా కార్యదర్శి గొల్ల వీరాస్వామి, గొల్ల కిరణ్, నాయకులు సోమేశ్వరరావు, పోలయ్య, నాగభూషణం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గాలాయగూడెంలో పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు, నాయకులు బోయపాటి గణేష్, మొటపర్తి గాంధీ, ఇరుకుల పాటి సాంబశివరావు, పెద్దిశెట్టి బసవయ్య, ఘంటా సుబ్బారావు, శ్రీనివాసరావు, కొండపల్లి శ్రీధర్, రాజు ప్రచారం నిర్వహించారు. సీతంపేటలో సర్పంచ్ పరసా లక్ష్మిసుజాత కనకరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), నాయకులు వర్రె సత్తిబాబు, ఉదయభాస్కర్, వార్డు మెంబర్లు, గృహసారథులు, కన్వీనర్లు, ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. ముప్పవరంలో ఉపసర్పంచ్ ముకుందరావు, పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవరప్పాడులో వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్రకుమార్, సర్పంచ్ సరిగే నాగరాజు, సొసైటీ మాజీ చైర్మన్ మేకా సాంబశివరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను బలపరచాలని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పోతునూరు, దోసపాడులో సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ మాజీ చైర్మన్ డీఎస్‌వీడీ ప్రసాద్ (బజ్జి), ఐటీ విభాగం జిల్లా చైర్మన్ గూడపాటి పవన్‌కుమార్, పార్టీ అధ్యక్షులు సున్నా ఆశీర్వాదం, ఎంపీటీసీ సున్నా నరేష్, నాయకులు సున్నా ఫణి, తలారి రామకృష్ణ, బుద్దా అర్జున, బీశెట్టి నూకరాజు, రమేష్, బత్రాజు సత్యనారాయణ, లింగాల రవి, వాసే డొమినిక్, గృహసారథులు, కన్వీనర్లు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దోసపాడులో ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, నాయకులు ఎస్.సుధాకర్, మహేంద్ర, మారయ్య,సురేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చల్లచింతలపూడిలో సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, నాయకులు రామకృష్ణ, వార్డు మెంబర్లు, గృహసారథులు, కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



దెందులూరు: వైఎస్ థామస్ రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

వైఎస్ థామస్‌రెడ్డి ప్రచారం

దెందులూరు: దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌ను గెలిపించాలని ఏపీ ఫాస్టర్స్ ఫెడరేషన్ చైర్మన్ వైఎస్ థామస్ రెడ్డి కోరారు. మంగళవారం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికే వరప్రసాదరావు, ఫాస్టర్ల అసోసియేషన్ నాయకులు జీవన్ ఫాస్టర్లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరారు. అబ్బయ్యచౌదరికి దెందులూరు నియోజకవర్గంలో మంచి పేరు ఉందని, తప్పక విజయం సాధిస్తారని థామస్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు డీబీఆర్‌కే చౌదరి తదితరులు ఉన్నారు.

ఈదురు గాలులతో భారీ వర్షం

- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, వృక్షాలు
- సహాయక చర్యల్లో నిమగ్నమైన అధికారులు



పెదవేగి: ముండూరులో కురుస్తున్న వర్షం



భీమడోలు: గుండుగొలనులో రోడ్డుపై కూలిన వృక్షం

భీమడోలు: భీమడోలు మండలంలో మంగళవారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో పలు గ్రామాల్లోని భారీ చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. ఒక్కసారిగా ఉధృతిగా గాలులు రావడంతో భారీ చెట్లు నేలకూలాయి. రైతులు తమ ధాన్యం రాశులపై బరకాలు కప్పారు. కొన్ని రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు వల్ల ఉక్కపోతలతో విలవిలలాడుతున్న ప్రజలు ఒక్కసారిగా కురిసిన వర్షానికి ఉపశమనం పొందారు. ఆగడాలలంక సబ్‌స్టేషన్‌కు వెళ్లే విద్యుత్ వైర్లు దెబ్బతినడంతో భీమడోలు, గుండుగొలను, పూళ్ల, ఆగడాలలంక, చెట్టున్నపాడు, మల్లవరం, లక్ష్మీపురం, కోరుకల్లు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. గుండుగొలనులోని మంచినీటి చెరువు రోడ్డులోని ఓ ఇంటిపై విద్యుత్ స్తంభం పడింది. కుటుంబ సభ్యులంతా పరుగులు తీసారు. ఒకటో వార్డులో ఓ భారీ వృక్షం రోడ్డుపై పడింది. పలు గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో వాటిని పునరుద్ధరించే పనుల్లో ఆశాఖ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఇప్పటి వరకు 5 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని, బుధవారం వాటన్నింటినీ పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని ఏఈ రామస్వామి తెలిపారు.

నేలకొరిగిన వృక్షాలు, విద్యుత్ స్తంభాలు

నిడమర్రు: ఈదురుగాలులు, కుండపోతగా కురిసిన వర్షాలకు మంగళవారం మండలంలో పలు గ్రామాల్లో భారీ వృక్షాలుతోపాటు, 20 వరకూ విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. మందలపర్రు, క్రొవ్విడి, పత్తేపురం, అడవికొలను, బువ్వనపల్లిలో రహదారులపై నెలకొరిగిన వృక్షాలతో రాకపోకలకు, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రాత్రి 9 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సరఫరా పునరుద్ధరించేలా కృషి చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ మురళీకృష్ణ తెలిపారు.


తుఫాను హెచ్చరికలతో రైతుల బెంబేలు

పెదవేగి : పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వడగాల్పుల ప్రభావంతో ఉక్కిరిబిక్కిరవుతున్న మండలంలోని ప్రజలకు తుఫాన్ ప్రభావంతో మంగళవారం కురిసిన భారీ వర్షం ఊరటనిచ్చింది. ఉష్ణతాపం మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేయడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో తుఫాను కారణంగా ఒక్కసారిగా ఈదురు గాలులు, మెరుపులతో కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది. వర్షానికి ముందు విపత్తు నివారణ శాఖ పిడుగులు పడతాయని చేసిన హెచ్చరికలతో స్థానిక రెవెన్యూ అధికారులు మెసేజ్‌ల ద్వారా ప్రజలను అప్రమత్తం చేశారు. ముందస్తు జాగ్రత్తగా విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ధాన్యాన్ని బయట ఆరబోసుకున్న రైతులు ఆకాశంలో కారు మబ్బులు, పడుతున్న చినుకులు చూసి బెంబేలెత్తిపోతున్నారు. ధాన్యం రాశులపై టార్పాలిన్లు, బరకాలు కప్పి రక్షించుకునే పనిలో నిమగ్నమయ్యారు.


అకాల వర్షం ప్రజలకు ఉపశమనం

పెదపాడు: మండలంలో మంగళవారం విపరీతంగా గాలులువీచడంతో పాటు వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం కలిగింది. వంగాయగూడెం సబ్‌స్టేషన్ వద్ద వీచిన గాలుల కారణంగా సాంకేతిక సమస్య ఏర్పడి 18 గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.


సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి



గణపవరం: కొందేపాడులో వాసుబాబుపై పూలవర్షం కురిపిస్తున్న మహిళలు



గణపవరం: వెంకట్రాజపురంలో వ్యవసాయ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న సర్పంచ్ సురేష్



భీమడోలు: వద్లపట్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పుప్పాల కార్తీక్, నాయకులు

గణపవరం: పేదలందరికీ సంక్షేమ ఫలాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకంగా అందించారని, ప్రజలంతా మళ్లీ వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని గణపవరం మండలం వెంకట్రాజపురం సర్పంచ్ మల్లంపల్లి సురేష్ అన్నారు. మంగళవారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబుకు మద్దతుగా పొలాల వద్దకు వెళ్లి వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులు, కూలీలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు. ఉంగుటూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు మంగళవారం గణపవరం మండలం జల్లికాకినాడ, అప్పనపేట, కొందేపాడు, గోపవరం, ముగ్గుళ్లలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాసుబాబు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను వివరించి ఫ్యాన్‌గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

పేదలకు మేలు చేయడమే లక్ష్యంగా జగనన్న మేనిఫెస్టో

భీమడోలు: పేదలకు మేలు చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో పథకాలు ప్రకటించారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి పుప్పాల కార్తీక్ అన్నారు. మండలంలోని వద్లపట్ల, నరెడ్లగూడెం గ్రామాల్లో సోమవారం రాత్రి పార్టీ శ్రేణులంతా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేసారు. వీవీప్యాడ్‌ల నమూనాలను తీసుకెళ్లి అభ్యర్థులకు కేటాయించిన స్థానాలు, ఫ్యాన్ గుర్తును చూపించి రాబోయే ఎన్నికల్లో ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ నవలం నాని, మాజీ వార్డు ఏలూరు సంకురుడు, మాగంటి రంగారావు, పెద్దలు పున్నం నాని, నఎంసీ డైరెక్టర్ పిల్లంగోళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.